## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మిర్జాలగూడలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 29: ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ అన్నారు. ఆదివారం మిర్జాలగూడలోని ఎల్లమ్మ దేవాలయంలో అరుంధతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉచిత వైద్య శిబారాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు పీవీ సత్యనారాయణ, కార్యదర్శి బయలు అనిల్ కుమార్, స్థానిక నాయకులు భిక్షపతి, మల్లేశ్ ముదిరాజ్, యాదవ్, సిద్ధిరాములు, నాగేశ్‌గౌడ్, రెడ్డ వాసు, కిట్టు , కన్న, రాజు ముదిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం



సిద్ధార్థ (ఫైల్)

మల్కాజిగిరి, అక్టోబర్ 29: ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... దమ్మాయిగూడకు చెందిన చేతన్(19) మల్కాజిగిరి శివపురికాలనీలోని సిద్ధార్థ షాపింగ్ సెంటర్‌లో సేల్స్‌బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 21న ఉదయం షాపు యజమాని చేతన్ కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి చేతన్ పనికి రాలేదని తెలిపాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతని కోసం అంతటా వెతికినా ఆచూకి ఆచూకీ లభించలేదు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజల సంక్షేమా నికి కృషి చేస్తాం..



మల్కాజిగిరి, అల్వాల్, అక్టోబర్ 29: ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్‌లోని చంద్రపురం కాలనీలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంయుక్తంగా ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఎస్ రాజు, శ్రీనివాస్, జార్జి, మల్లేష్‌గౌడ్, సూర్యప్రకాష్‌రెడ్డి, రాజు, ప్రేమ్‌కుమార్, నిర్మలారెడ్డి, వీణ, నిర్మల, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సాయి హత్యకు కుట్ర ?

మల్కాజిగిరి, అక్టోబర్ 29: బీజేవైఎం జాతీయ కోశా ధికారి పీఎం సాయి హత్యకు సుపారి గ్యాంగ్ రెక్కి నిర్వ హించింది. ఈ సంఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. అల్వాల్‌లో నివాసం ఉంటే బీజేవైఎం జాతీయ కోశాధికారి పీఎం సాయి ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు రెక్కీ నిర్వహించారు. గమనించిన సాయి సీసీ కెమెరాల క్లిప్పింగ్‌తో శనివారం అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న కుల సంఘాలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో ఆదివారం సాయి ఇంటికి వచ్చారు. టీంసాయి పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తున్న పీఎం సాయికి ఏదైనా హానిజరిగితే ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ.. ప్రజలకు న్యాయం జరగడానికి పోరాడుతున్నానని అన్నారు. మీ మద్దతు ఉండడం వల్ల ధైర్యంగా ముందుకు పోతామని అన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం..

- అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి
- మల్కాజిగిరిలో నవంబర్ 1న మంత్రి హరీష్‌రావుతో ఆత్మీయ సమావేశం

మల్కాజిగిరి, అక్టోబర్ 29: బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మల్కాజిగిరి ఆ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం అల్వాల్‌లోని ఎంబీసీ చైర్మన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్తే బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ప్రస్తుతం ఉన్న నాయకులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మల్కాజిగిరి, అల్వాల్ చౌరస్తా అభివృకి నోచుకోలేదని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నారని, అర్హులైన వారందరికి అందేలా కృషి చేస్తామని అన్నారు. మంత్రి హరీష్‌రావు నవంబర్ 1న సాయంత్రం 4గంటలకు మల్కాజిగిరిలోని లక్ష్మీసాయి గార్డెన్‌లో జరిగే ఆత్మీయ సమావేశానికి హాజరవుతారని అన్నారు. పార్టీ ఎన్నిల మ్యానిఫెస్టోను ప్రజలకు సవివరంగా తెలియచేయాలన్నారన్నారు. ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలందరూ పార్టీతోనే ఉన్నారని అన్నారు. సమావేశాన్ని విజయవంతంచేసి పార్టీ సత్తాచూపిస్తామని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పే తప్పుడు మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సునీతారాము యాదవ్, మల్కాజిగిరి సర్కిల్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్‌కిశోర్, సత్యనారాయణ, రాజేష్‌కన్న, శ్రీనివాస్ గౌడ్, సిరిగిరి నర్సింగరావు పాల్గొన్నారు.



అల్వాల్‌లోని ఎంబీసీ చైర్మన్ కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మౌలాలిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్, వెంకటేశ్వరనగర్ తిరుమల గార్డెన్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి

# మైనారిటీల అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి

మల్కాజిగిరి, అక్టోబర్ 29: మైనారిటీల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని మల్కాజిగిరి ఆ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మౌలాలి, ఈస్ట్ ఆనంద్‌బాగ్, మచ్చ బొల్లారం, మల్కాజిగిరి, అల్వాల్ డివిజన్‌లలోని బస్తీలు, కాలనీల్లో ఆయన పాదయాత్ర చేశారు. అలాగే.. పార్టీ నేతల సమావేశాల్లో, ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీలకు పూర్తి రక్షణ కల్పిస్తామని అన్నారు. మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం రెసిడెన్సియల్ స్కూల్స్, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం చేస్తున్నామని అన్నారు. షాదీముబారక్ పథకంలో రూ.2,00,116 అందజేస్తామని అన్నారు. బస్తీల్లో నివసిస్తున్న వారికి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో నివసిస్తున్న గిరిజనుల అభివృద్ధికోసం స్వయం ఉపాధి పథకం ప్రారంభిస్తామని అన్నారు. పేదలకు హెల్త్ ఇన్సూరెన్స్ అందజేస్తామని అన్నారు. అరుంధతి దవాఖాన ద్వార ఉచితంగా వైద్య సేవలు చేస్తున్నామని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, బద్దం పరశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, అనిల్‌కిశోర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

### మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి.. పలు ప్రాంతాల్లో ప్రచారం



వెంకటాపురం డివిజన్‌లో జరిగిన సమావేశంలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్



వెంకటాపురం డివిజన్‌లో జరిగిన సమావేశంలో కార్పొరేటర్ సబితాకిశోర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన మహిళలు



సమావేశంలో మాట్లాడుతున్న మర్రి



ప్రచారంలో భాగంగా కాలనీలో పాదయాత్ర చేస్తూ స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి